నవతెలంగాణ
మహబూబ్‌నగర్
మంగళవారం జనవరి 23, 2024 www.navatelangana.com

హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ- బాలానగర్.



రామ జన్మభూమి అయోధ్యలో బలరాముని నిర్మాణ కార్యక్రమంలో పల్లెల నుండి పట్టణాల వరకు అంతా రామమయం తో దేవాలయాలు సోమ వారం కిటకిటలు ఆడాయి. బాలానగర్ మండల కేంద్రంలో గల హనుమాన్ దేవాలయంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ,తిరుపతి వెంకటేశ్వర రెడ్డి ,యాదగిరి గౌడ్, గ్రామ పెద్దలు ఉన్నారు.

సూపర్ మార్కెట్ ప్రారంభం

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి బస్టాండ్ కూడలి వద్ద ఎస్ ఆర్కె మార్ట్ సూపర్ మార్కెట్‌ను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ మార్కెట్ కట్టా శివకుమార్ ఓనర్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ మార్కెట్ అంటేనే ప్రతి వస్తువు లభించే దుకాణ సముదాయమ న్నారు.ఎవరికి నచ్చిన వస్తువులు వారు కొనుగోలు చేసుకోవచ్చని ఆయన అన్నారు. దుకాణంలో సరసమైన ధరలకు అన్ని వస్తువులు లభిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. జిల్లా



ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి .మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి,వాటర్ ప్లాంట్ బిచ్చు నాయక్,గుడిబండ సర్పంచ్ గోపి నాయక్ పలువురు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర నాయకత్వంతో చల్లా వంశీ చంద్ రెడ్డి భేటీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కాంగ్రెస్ పార్టీ తరపున మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజక వర్గానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వా నితులు చల్ల వంశీ చందర్ రెడ్డి సమావేశం అయ్యారు. సోమ వారం హైదరాబాద్ లోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయమైన మఖ్దూంభవన్‌లో సీపీఐ రాష్ట్ర న్యాయకత్వంతో ప్రత్యేక ఆహ్వా నితులు , మాజీ శాసనసభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డి భేటీ పలు రాజకీయ అంశాలు చర్చించారని తెలిపారు.మాజీ శాసన సభ్యులు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, జాతీయ సమితి సభ్యులు పళ్ళా వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలం గాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు లో సీపీఐ పాత్రని అభినందించారు. ప్రస్తుత దేశ రాష్ట్ర రాజకీయాలపై రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రజా పాలన పై రాహుల్ గాంధీ గారి భారత్ జోడో న్యాయ్ యాత్రకులి వస్తున్న అశేష ప్రజాదరణతో పాటు అనేక అంశాలను చర్చించారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సీపీఐ కలిసి పనిచేయవలసి అవశ్యకత పై ఏకాభిప్రయాన్ని చేప్పారు.

పౌష్టికాహారంతోనే క్షయ వ్యాధి నివారణ

• డాక్టర్ కృష్ణ కుమార్



నవ తెలంగాణ- మిడ్జిల్

పౌష్టికాహారంతోనే క్షయ వ్యాధి నివారించవచ్చని ప్రజలందరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని డాక్టర్ కృష్ణకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్దారణ శిబిరం ఏర్పాటు చేశారు. 42 మందికి తెమడ పరీక్షలు, 95 మందికి ఎక్స్రేరే తీసినట్లు తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆస్పత్రిలోనే ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు వైద్య సిబ్బంది సూచిస్తున్న సూచనలు పాటిస్తూ పౌష్టి ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య, ఆశా వర్కర్లు నర్మదా చెన్నమ్మ సుగుణమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా కిక్‌బాక్సింగ్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఈనెల 20, 21 తేదీల్లో జరిగిన ఖేలో ఇండియా మహిళల కిక్ బాక్సింగ్ పోటీల్లో ఆర్కే స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు జిల్లా స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవికుమార్ తెలిపారు. పాయింట్ ఫైట్, మ్యూజికల్ విభాగాల్లో విద్యార్థులు పతకాలు పొందినట్లు తెలిపారు. 45 కేజీల విభాగంలో యామిని నాయుడు బంగారు పతకం, 47 కేజీల విభాగంలో వర్శిని రజత పతకం , 50కేజీల విభాగంలో కావ్యశ్రీ రజత పతకం, -37కేజీల విభాగంలో సారిక బంగారు పతకం, -35 కేజీల విభాగంలో నవ్య కాంస్య పతకం, 40కేజీల విభాగంలో సాయిస్రుజన కాంస్య పతకాలు సాధించగా సౌమ్యమనస్విత, వీణ పార్టిసిపేషన్స్ సర్టిఫికెట్లు అందుకున్నట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినులను కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్, జిల్లా అధ్యక్షులు రవికుమార్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

ఆపదలో ఉన్నప్పుడు అండగా ఉందాం : కాంగ్రెస్

నవతెలంగాణ- మిడ్జిల్



గ్రామంలో ఎవరికైనా ఆపద వస్తే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీఅండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు విజయ్ కుమార్ అన్నారు. వాడ్యాల గ్రామానికి చెందిన పద్మ శాలి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు గడ్డల విజయ్ కుమార్ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం భౌతికకానికి నివాళులర్పించారు. గ్రామంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా ఉండాలని ఉద్దేశంతో గ్రామంలో ఎవరు చనిపోయిన వారి కుటుంబాలకు అండగా ఉంటూ అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులతో కలిసి అంద జేశారు.ఈ కార్యక్రమంలో మాధారం మల్లయ్య, కటిక నాగేశ్వర్, వడ్ల జనార్దన్ చారి, మంగలి రమేష్, తంగ్రికంటి జంగయ్య, మాధారం బస్వరాజ్, సాంబశివుడు, పాలబూత్ తిరుపతయ్య, గడ్డల రమేష్, బీర్లా రాములు, గజ్జల మహేష్, గడ్డల శేఖర్, కొమ్ము వెంకటయ్య, ప్రురు నరసింహ్మా, రత్నమయ్య, వడ్ల రాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం అయోధ్యలో బాల రాముని విగ్రహప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ప్రతి ఇంటిపై కాషాయ జెండాను ఎగురవేసి గ్రామాల్లో వీధులను శుభ్రం చేశారు. గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆల యాల్లో ప్రత్యేక పూజలతో,శ్రీరాముని పల్లకి సేవ గ్రామ వీధుల్లో నిర్వహించారు.అనంతరం అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామా ల్లోని చిన్నపెద్ద తేడా లేకుండా, కుల మతాలక తీతంగా, అన్ని రాజకీయ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీజేపీలో బీటలు

• నాగం మొదలుకొని సతీష్‌మాదిగ దాక
• యెన్నం పార్టీ ఏకంగా ఎమ్మెల్యేగా గెలిచిన వైనం
• పార్టీ వీడటం తప్ప చేరికలు శూన్యం
• పార్లమెంటు ఎన్నికల వరకు మరింత మంది పార్టీని వీడే అవకాశం







ఒక వైపు ఉమ్మడి జిల్లాలో డిపాట్లు గల్లంతయ్యి ఉనికిని కోల్పోయింది. ఇప్పుడు బీజేపీ పార్లమెంటు ఎన్నికల గెలవడానికి రామబాణాన్ని ఎక్కుపెట్టడానికి సిద్ధం అవుతోంది. శాసన సభ ఎన్నికలకు ముందు తర్వాత అనేక మంది నాయకులు బీజేపి వీడి కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లో కలిసిపోయారు.ఇప్పుడు మరింత మంది పార్టీని వీడేందుకు సిద్ధమౌతున్నారు.మత రాజకీయాలు ప్రజా సంక్షేమం గురించి ఏమాత్రం మాట్లాడని బీజేపీ పట్ల జిల్లా ప్రజలకు నమ్మకం లేకుండా పోయిందని కషాయి శ్రేణులే విమర్శలు అంటున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ ఉద్యమ సమయంలో నగారా బేరి పేరుతో ఉద్యమాలు చేసిన నాగం జనార్ధన్‌రెడ్డి రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీజేపిలో చేరారు. ఆతర్వాత నాగర్‌కర్నూల్ నుండి ఆయన కుమారుడు మర్రి శశిధర్‌రెడ్డి, నాగం జనార్ధన్‌రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంటు నుంచి బరిలో నిలిచారు. ఇద్దరూ ఓడిపోయారు. అప్పట్లో పాత బీజేపి క్యాడర్ నాగం గెలుపుకోసం కృషి చేయలేదనే విమర్శలు వచ్చాయి. ఆతర్వాత బీజేపీ వీడి కాంగ్రెస్‌లో చేరారు. మొన్న జరిగిన ఎన్నికలకు ముందు నాగం బీఆర్‌ఎస్‌లో చేరడం మనకు తెలిసిందే. కొండ మణెమ్మ, నగేష్‌లు సైతం బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిపోయారు. ముఖ్యంగా వీరు గతంలో కాంగ్రెస్‌లో ఉన్నవారే. తాజాగా అచ్చంపేట నుండి బీజేపి అభ్యర్థి పోటీ చేసిన సతీష్‌మాదిగ మూడు రోజుల క్రితం రాజీ నామా చేశారు. ఇతనికి ఎన్నికల్లో టికెట్ ఇచ్చి కనీసం ప్రచార క్యాంపెయిన్‌కు సైతం రాలేదు. బీఫామ్ ఇవ్వడంలోనూ...నానా ఇబ్బందులు పెట్టారు. జిల్లా ఇంచార్జిగా ఉన్న వారు తప్పుడు రిపోర్టు ఇచ్చి ఆయనను పార్టీనుండి వెళ్లిపోయే విధంగా వ్యవహరిస్తే... ఆయన తన ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కమిటికి రాజీనామా చేశారు. గద్వాలలో డీకె అరుణ ప్రధాన అనుచరుడు గడ్డ కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలు బీజేపీని వీడారు. ముఖ్యంగా అనేక మంది బీసీలు సైతం బీజేపి వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వనపర్తి జిల్లాలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు టి. కృష్ణ అనేక మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరి పోయారు. ఇక నారాయణపేట జిల్లాలో మాజీ జడ్పీటీసీ సభ్యులు బార్ల అరుణ అశోక్, విమల అంజయ్య యాదవ్,బీజేపీని వీడి కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేశారు. ఇక మహబూబ్‌నగర్‌లో అయితే బీజేపి బలోపేతం కృషి చేసి ఎన్‌పి వెంకటేష్ బీజేపికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఇక బీజేపీ ఎమ్మెల్యేగా రెండున్నర ఏళ్లపాటు పనిచేసిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సైతం బీజేపికి రాజీనామా చేసి కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక మహబూబ్ నగర్‌లో అనేక మంది బీజేపీని వీడి బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లో చేరారు.

కల తప్పిన కషాయపార్టీ

ఉమ్మడి జిల్లాలో కశాయ పార్టీకి కలతప్పినట్లయింది. ముఖ్యంగా వచ్చే పార్లమెంటు ఎన్నికల సమయం లోనూ...రాజీనామాలు ఆగకపోవడం వల్ల ఆపార్టీలో ఆందోళనలు మొదలయినాయి. ప్రజల ఎజెండా వదలి మతమే గెలిపిస్తుందనుకునే వారికి ఇప్పుడు జరుగుతున్న పరిమాణాలు గుణపాఠంగా ఉంటాయి. బీజేపి పరిస్థితి చూస్తే గతంలో వచ్చిన ఓట్లు సైతం ఈసారి వచ్చే అవకాశాలు లేవని పలువురు తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

• కలెక్టర్ జి. రవి నాయక్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ రకాల సమస్యల పరిష్కారం నిమిత్తమై ప్రజలు వారి ఫిర్యాదులను సమర్పించి నప్పుడు జిల్లా కలెక్టర్ ఆయా జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకుని ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరికొన్ని ఫిర్యాదులకు సంబంధించి మండలా లలోని తహసిల్దార్లు ,ఎంపీడీవోలతో మాట్లాడుతూ ఫిర్యాదు దారుల సమస్యను వివరిస్తూ ఫిర్యాదుల పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా అన్ని స్థాయిలలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే



ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అందువల్ల ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు ,డిఆర్ఓ కే వి వి రవికుమార్, జెడ్పిసిఓ జ్యోతి, డిఆర్డిఓ యాదయ్య, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా అధికారులు, తదితరులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు అభినందనలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా శాఖ ఉత్తమ నిర్వహణతో పాటు, ఉత్తమ సేవలు అందిస్తున్నందుకుగాను ఐఎస్ఓ 9001-2015 సర్టిఫికెట్ రావడం పట్ల జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ జి. రవి నాయక్ రెడ్ క్రాస్ రెడ్ క్రాస్ జిల్లా శాఖను అభినందించారు. సోమవారం హెచ్ వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆలపాటి శివయ్య సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్‌కు ఐఎస్ఓ సర్టిఫికెట్ ను అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు ఐఎస్ఓ 9001- 2015 సర్టిఫికెట్ రావడం అభినందనీయమన్నారు. జిల్లా శాఖ కమిటీ తోపాటు, సభ్యులందరూ కష్టపడి పని చేయడం వల్ల ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని అన్నారు. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆలపాటి శివయ్య మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సక్రమ నిర్వహణతోపాటు, క్వాలిటీ, సర్టిఫికేషన్, డాక్యుమెంటేషన్, ప్రొసీజర్, పద్ధతుల అమలు అన్ని విషయాలలో ముందుందని తమ బృందం పూర్తిస్థాయిలో సంతృప్తి చెందిన తర్వాతే ఐఎస్ఓ 9001 -2015 సర్టిఫికెట్ కు ఎంపిక



చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా శాఖ రక్తదాన శిబిరాల నిర్వహణతో పాటు, సభ్యత్వ నమోదు ,శాంతి వనం, సన్నిధి అనాధాశ్రమాల నిర్వహణ,సామాజిక కార్యక్రమాల నిర్వహణలో ముందుంది. అంతేకాక జనరిక్ మందులను ప్రజలకు చేర్చడం ,అంబులెన్స్ ల నిర్వహణ వంటి వాటితోపాటు, సామాజిక కార్యక్రమాలను పట్టణస్థాయి నుండి గ్రామాలకు విస్తరించింది.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు లయన్ నటరాజ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శామ్యూల్, కోశాధికారి జగపతిరావు, రెడ్ క్రాస్ సభ్యులు భీమ్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, డిఆర్ఓ కేవీవీ రవి కుమార్, జడ్పీ సీఈవో జ్యోతి, డిఆర్డిఓ యాదయ్య,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ఉన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ- మహమ్మదాబాద్

గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కార్మికుల కనీస వేతనం 26,000 అమలుపరచాలని,ప్రభుత్వ రంగాన్ని ప్రతిష్టపరిచి, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి,పాత పెన్షన్ స్కీమును పునరుద్ధరించాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు.వారి వేతనం పెంచాలని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అను సరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను వెనక్కి తీసుకోవాలన్నారు.కష్టజీవులు పేదల సమస్యలను పరిష్కరించి, ఫిబ్రవరి 16న తలపెట్టిన సకల జనుల సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ. గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు నెలలుగా బకాయి ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. గ్రామాల్లో కష్టపడి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలన్నారు.ఇతర రంగాలైన అంగన్వాడీ, భవన నిర్మాణ,హమాలీ, కార్మికుల సమస్యను కోరుతూ ఫిబ్రవరి 16న తలపెట్టిన సమ్మె విజయవంతం చేయాలని కోరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
మంగళవారం | జనవరి 23, 2024 | www.navatelangana.com

ప్రజావాణికినాలుగు దరఖాస్తులు



వనపర్తి రూరల్ : సోమవారం నిర్వహించిన పోలీసు ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నాలుగు ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షిత కే మూర్తి తెలిపారు. ఫిర్యాదు దారుల సమస్యలను ఆమె స్వయంగా విని ఫిర్యాదుదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబ ంధిత అధికా రులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి భార్యా భర్తలకు సంబంధించిన ఫిర్యాదులు రెండు , భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 2 అందాయని తెలిపారు.

కిక్ బాక్సింగ్‌లో బాలికలకు నాలుగు స్వర్ణాలు



వనపర్తి రూరల్ : హైదరాబాద్ నందుగల ఎల్బీ స్టేడియంలో ఈనెల 20 21 తేదీల్లో కిక్ బాక్సింగ్ ఉమెన్స్ లీగ్ పోటీలను తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వనపర్తి జిల్లా నుంచి గోజురియో కరాటే బాక్సింగ్ అకాడమీకి చెందిన నలుగురు విద్యార్థినులు నాలుగు స్వర్ణ పథకాలు సాధించారు 37 కేజీల పాయింట్ ఫైవ్ విభాగంలో దాసరాజు అనన్య 42 కేజీల కేజీ పాయింట్ ఫైవ్ విభాగంలో సింగారపు ఝాన్సీ 46 కేజీల హార్ట్ స్టైల్ విభాగంలో కేతావత్ రేణుక యాభై ఐదు కేజీ.5 విభాగంలో తుప్పల్లి కీర్తన స్వర్ణాలు సాధించారు. సాధించిన వారికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐఏఎస్ అధికారి అనిత మరియు ఒలంపిక్ సెక్రటరీ జగదీష్ యాదవ్ చేతుల మీదుగా స్వర్ణాలను అందుకున్నారు. విజేతలను తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు సెక్రటరీ మహిపాల్ ఉపాధ్యక్షులు కరాటే శేఖర్ నర్సింగ్‌రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు ఎం శివకృష్ణ యాదవ్ ఎస్ వరుణ్ ఎం త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు సిద్ధం చేయాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

గణతంత్ర దినోత్సవ వేడుకలను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో జనవరి, 26న గణతంత్ర వేడుకలు, జనవరి 25నా జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమాల నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26 న జరిగే గణతంత్ర వేడుకలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులకు బాధ్యతలు అప్ప గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ పతాకా విష్కరణ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరిగే విధంగా చూడాలని నోడల్ అధికారి గా ఆర్డీవో కు బాధ్యతలు అప్పగించారు. ప్రముఖులకు, స్వాతంత్ర్య సమర యోధులకు ఆహ్వానం పంపించే విధంగా కలెక్టరేట్ ఎ. ఒ కు బాధ్యతలు అప్పగించారు. వేదిక, బ్యారికేడింగ్, మైక్ సిస్టం బాధ్యతలను రోడ్లు భావాల శాఖ అధికారికి, పారిశుధ్యం, తాగునీరు కు మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు. ఆయా సంక్షేమ శాఖల నుండి స్టాల్ లు ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకునే విధంగా జాతీయ భావం ఉట్టిపడే విధంగా ఉండాలని ఇందుకు ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ఉదయాన్నే ప్రభాత భేరి జరగాలని అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో విద్యార్థులు పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు, జిల్లాలోని ప్రముఖులు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది భారీ సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని కోరారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యమైన కూడళ్లు మూడు రోజులపాటు విద్యుత్ దీపాలతో అలంకరించే విధంగా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా జనవరి 25వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, సిబ్బంది అందరూ ఐ.డి.ఓ.సి లో ప్రతిజ్ఞ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో ఓటరు అవగాహన ఫోరం ఏర్పాటు చేసుకోవాలని, 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం, తప్పకుండా ఓటు వేయడం, రాజ్యాంగం కల్పించిన హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫోరం పనిచేయాలని సూచించారు. కొత్తగా ఓటరు నమోదు అయిన వారికి, సీనియర్ ఓటర్లకు సన్మానం చేసే విధంగా చూడాలని సూచించారు. అధికారులు ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిష్కరించండి : కలెక్టర్



వనపర్తి : ప్రజాపాలన సందర్భంగా వచ్చిన ఐదు గ్యారంటీల తో పాటు ప్రజలు ఇచ్చిన ఇతర దరఖాస్తులు సంబధిత శాఖాధికారులు, తహశీల్దార్లు తమ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, ఆన్లైన్ ద్వారా ఉన్న తహశీల్దార్లు దిశానిర్దేశం చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునకు ఒక కాపీ పంపిస్తూ మరో కాపీని జిల్లా కలెక్టర్ కు ప్పించల్సింది గా ఆదేశించారు. అంతే కాకుండా ఇటీవల జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు 5 గ్యారంటీ లతో పాటుగా వారికి సంబంధించిన ఇతరత్రా సమస్యల పై చాలా దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఏ శాఖకు సంబంధించి ఆ శాఖ వారు సత్వరమే పరిష్కరించి ఫిర్యాదు దారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. పరిష్కరించేందుకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కేవలం 22 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. జిల్లా అధికారులు, ఆన్లైన్ ద్వారా తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఆటో,టాటాఏసీ,క్యాబ్‌డ్రైవర్లను ఆదుకోవాలి

- 25న డ్రైవర్ల ర్యాలీ ,నిరసన, కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊశన్న



పెబ్బేరు : ఆటో, టాటా ఏసీ, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊశన్న కోరారు. సోమవారం పెబ్బేరు బాలాజీ తుఫాన్ అసోసియేషన్ డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా వ్యాప్తంగా లారీ ,డీసీఎం , టిప్పర్, రెడీమిక్స్ ,తూఫాన్, టాటా ఏసీ , మినీ వ్యాన్ ,జీపు ,క్యాబ్, గూడ్స్ ట్రాన్స్పోర్ట్ , ఆటో డ్రైవర్లు స్కూల్ బస్సు ,ప్రైవేట్ బస్సు ,ట్రాక్టర్ , అన్ని రకాల వాహనాల డ్రైవర్లతో ఈ నెల 25,న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందని అన్నారు. రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, డ్రైవర్లకు నష్టం చేసే సెక్షన్లు కేంద్ర ప్రభుత్వం "భారత న్యాయ సంహిత" చట్టాన్ని తెచ్చారని, ఈ చట్టంలోని సెక్షన్ 106(1)(2) చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. ద్వారా శిక్షలను పెంచారు. ప్రమాదం జరిగిన సమయంలో రక్షణ కోసం స్పాట్లో డ్రైవర్ వెళ్లి పోతే అటువంటి ఘటనలకు "హిట్ అండ్ రన్" 7 లక్షల వరకు జరిమానా 10 సంవత్సరాల జైలు శిక్ష ఈ చట్టం అమల్లోకి వస్తే డ్రైవర్లు బతుకులు జైలు పాలువుతాయి వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడానికి స్వాగతిస్తున్నాం కానీ, ఈ నిర్ణయం వల్ల గతంలో ఆటోలో ప్రయాణించే వారి సంఖ్య పూర్తిగా పడిపోయింది, ఫలితంగా ఆటోడ్రైవర్లకు పూట గడవడం కష్టంగా మారింది అని, డ్రైవర్లకు ఇండ్ల స్థలాలు ,గృహ నిర్మాణం కోసం ప్రభుత్వ పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలి ,విద్యార్థికులై ఉండి ఉద్యోగం దొరక్క స్వయం ఉపాధి కింద ఆటో డ్రైవర్లుగా పని చేసుకుంటున్నారు అని అన్నారు. బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు గీత, నేత ,బీడీ కార్మికులకు ఇస్తున్నట్లుగా తరహాలో 4500/ జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేర్ టౌన్ బాలాజీ తుఫాన్ అసోసియేషన్ నాయకులు ఉమేష్ గౌడ్, వైదు, భీముడు, సూరి బాబు గౌడ్, బండలయ్య, నాగిరెడ్డి, శివ, మన్యం, బక్కయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం



పెబ్బేరు : అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ యువ నాయకులు ఎద్దుల సాయినాథ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కాలనీలో ఉన్నటువంటి యువతి జీ. లలిత ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి పై చదువులకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ఆ యువతికి రూ.10,000/- లు ఆర్థిక సాయం చేయడం జరిగింది.అలాగే అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రం బాలస్వామి రూ. 5000/-లు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో అమ్మాయి పైచదువుల నిమిత్తం ఎలాంటి సహాయానికైనా తాము ముందు ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు సంతోష్, టీచర్ శివశంకర్,సిద్ది సురేష్ ,సిద్ధి రాములు,భీష్మ, వసంత్ రావు ఎద్దుల సాయినాథ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

కాలిన వ్యక్తికి ఆర్థికసాయం



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామానికి చెందిన కావలి సరోజ సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైనది. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు రూ. ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిన్నెచెర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు కృష్ణ కాంత్ (వంశీ)మన్మోహన్, శ్రీకాంత్, రంజిత్ , సీ మొన్, అమరచింత పట్టణఅధ్యక్షులు అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో కలెక్టరుకు విలేఖరుల వినతి



వనపర్తి : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణంలో జర్నలిస్టులకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల విషయంలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్‌కు ప్రజావాణిలో వనపర్తి జిల్లా జర్నలిస్టు ఇళ్ల స్థలాల బాధితుల సంఘం అధ్వ ర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ విషయంలో నిజమైన విలేకరులకు అన్యా యం జరిగిందని, ఇతరులకు ప్లాట్లు కేటాయించడంలో కొందరు విలేకరులు సంఘం నాయకులమని కీలక పాత్ర వహించారని అందులో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యు లకు, గతంలో ప్లాట్ల స్థలాలు పొందినవారు, ఇతర ప్రాంతాలలో పనిచేస్తున్న వారు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు కానివారు ఇళ్ళ స్థలాల పట్టాలు పొందినట్లు వారు కలెక్టర్ కు వివరించారు. జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల బాధితుల సంఘం ప్రతినిధుల వినతిపత్రంపై స్పందించిన జిల్లా కలెక్టర్ అక్రమాలకు గురైన స్థలంలో పాతిన రాళ్ళను పెరికి అట్టి స్థలంలో ప్రభుత్వ భుమిగా బోర్డ్ పాతాలని ఆదేశించారు. ఈ విషయములో జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినందుకు జర్నలిస్టులు కలెక్టర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో విద్యార్థి ప్రతిభ

వీపనగండ్ల : శ్రీనివాస్ రామానుజన్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మ్యాథమెటిక్స్ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించిన పోటీ పరీక్షలో వీపనగండ్ల జెడ్పీహెచ్ఎస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి బీ, చరణ్ తేజ్ జిల్లాస్థాయిలో సెకండ్ ర్యాంక్ రావడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో సెకండ్ రావడం పట్ల అభినందనీయమని, ఈనెల 29న రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షల్లో కూడా ప్రతిభ కనపర్చటానికి కృషి చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

క్షయవ్యాధిపై అవగాహన

వీపనగండ్ల : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల వ్యాధి గ్రస్తులు ఆందోళన చెందవద్దని, చికిత్స తీసుకుంటే నయం కావడం జరుగుతుందన్నారు. వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వైద్యులు చెప్పిన విధంగా సక్రమంగా మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నరసింహారెడ్డి, డాక్టర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విద్యా సమస్యలపై స్పందించాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి

వనపర్తి : విద్యారంగంలో తలెత్తుతున్న సమస్యలపై విద్యార్థిలోకం ఎప్పటికప్పుడు స్పందించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డీ. కిరణ్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని డిఎస్ఆర్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా సోమవారం రెండవ రోజు కొనసాగాయి. ఈ సదస్సులకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ "విద్యార్థి ఉద్యమ చరిత్ర క్లాస్" ను బోధించారు. అనంతరం శిక్షణ తరగతులను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆది,జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, నాయకులు మల్లేష్, వీర,ప్రసాద్, నందు,మహేష్,అవినాష్,శివ,,స్వప్న విద్యార్థి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వనపర్తిరూరల్ : వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామంలో కుమ్మరి ఆంజనేయులు తనకు ఉన్నటువంటి ఎద్దుల మీద ఆధారపడి జీవనాన్ని కొనసాగించేవాడు దురదృష్టవశాత్తు ఇటీవలే ఎద్దులు చెరువులో పడి చనిపోవడంతో వారి ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఈ సంఘటన తెలుసుకున్న వనపర్తి పట్టణానికి చెందిన ఎర్ర సాయి యాదవ్ ఆ కుటుంబాన్ని సందర్శి ంచి వారి యోగక్షేమాలు తెలుసుకొని వా రికి పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితి మన నియో జకవర్గంలో ఎక్కడ జరిగిన వారికి అండగా ఉంటానని, ఆర్థిక పరిస్థితి సరిగా లేనటువంటి వారి కొరకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లేని వా రికి సహాయం చేయాలని యువత ఉన్నత స్థాయికి ఎదగాలని యువత రాజకీ యాల్లో అత్యున్నత స్థాయికి ఎదగాలని అన్నారు.



రాష్ట్ర మహాసభలను .. విజయవంతం చేయాలి

వీపనగండ్ల : ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర మహాసభలు వనపర్తి జిల్లా కేంద్రంలో 28 తేదీన నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల నాయకులు రాజబాబు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే మహా సభకు ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు , జిపి ఐ ఎఫ్ టి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులుపద్మ, వెంకటేష్ హాజరవుతున్నట్లు మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహేష్, ఎల్లమ్మ ,అనంతమ్మ, ఈశ్వరమ్మ, కురుమన్న తదితరులు పాల్గొన్నారు

అన్నదాన కార్యక్రమం

నవ తెలంగాణ వీపనగండ్ల. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండలం కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో దేవాలయాల్లో శ్రీరాముని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరాముని చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగిస్తూ ర్యాలీ నిర్వహించారు పుల్గర్ చర్ల, తూముకుంట గ్రామాలలో దేవాలయాల దగ్గర భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు అల్పాహారం



ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు రాబోయే పదవ తరగతి బోర్డు పరీక్షల నిమిత్తం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా విద్యార్థులకు (డీఎంఆర్)డాక్టర్ మురళీధర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ ఉదయం సమయంలో అల్పాహారం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ శ్రీ దేశయ్ ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుశీల, వైద్యు రమ్య,శారద ,వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ కమిటీ సభ్యుడు శ్యామ్, వెంకటరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

యువతకు ప్రాధాన్యత కల్పించడం హర్షణీయం

• వెంకట్‌ను కలిసిన భూమా కృష్ణవర్ధన్



మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలోని యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పించడం హర్షణీయమని ఆ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కృష్ణవర్ధన్ అన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ ను ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్క రించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి, యూత్ విభాగాలను ప్రోత్సహిస్తూ పలు పదవులను కల్పించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.



ఘనంగా శోభయాత్ర

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం పట్టణంలోని బీజేపీ క్యాంపు ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం వరకు పట్టణంలోని పుర వీధుల గుండా శ్రీరాముడు, హనుమంతు ఉత్సవ విగ్రహాలను పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం వద్ద, అన్నదానం, భక్తులు రాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్ర మాన్ని వీక్షించేందుకు భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ పుర ప్రముఖులు, కౌన్సిలర్లు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | జనవరి 23, 2024 | www.navatelangana.com

పాఠశాల అభివృద్ధి కొరకై సహకరిస్తా : సర్పంచ్

• ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



నవతెలంగాణ-పదర

పాఠశాల అభివృద్ధి కొర్కై నా వంతుగా సహకరిస్తానని పదర గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభు త్వ ఉన్నత పాఠశాలను సోమవారం నాయకులతో కలిసి సందర్శిం చారు. పాఠశాల లో సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని పాఠశాలలోనే విద్యార్థులను పట్టించుకోవడంలేదన్నారు. ఉపాధ్యాయులు వర్గాలుగా ఉండకుండా అందరు కలిసి పనిచేసి పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా చూడాలన్నారు. పాఠశాలలో సమస్య లను పరిష్కరించే విధంగా నా వంతుగా కృషి చేస్తానని వారు తెలిపారు. విద్యార్థులు 100శాతం హాజరయ్యే విధంగా చూసుకునే బాధ్యత మీదే అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామలింగయ్య యాదవ్, నాయకులు సతీష్ యాదవ్, సైదాజీ, మహేష్, తిమోతి, ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు దాసరి ఎల్లయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్లో..

రూ.5 భోజనం అమలు చేయాలి

• రైతులు, కార్మికులు, కూలీలకు ఆకలి తీరుతుంది



నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో రైతులు, వ్యవసాయ కూలీలు అధిక శాతం నివాస ఉంటున్నారు. నూటికి ఎనభై శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తారు. రైతులు, వ్యవసాయ కూలీలను దృష్టిలో పెట్టుకొని అచ్చంపేట పట్టణంలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 8 మండలాలు 120 పైగా గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఏజెన్సీ పల్లెలు గిరిజన తండాలు చెంచుపెంటలు అధికంగా ఉన్నాయి. మండల కేంద్రానికి 100 కిలోమీటర్ల పైగా గ్రామాలు విస్తరించి ఉన్నాయి. ఆయా గ్రామాలలో రైతులు పండించిన పంటలను అమ్ముకోవడానికి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌కు తీసుకొస్తారు. పంటలను అమ్ముకోవడానికి వచ్చిన రైతులు ఒకటి రెండు రోజులు మార్కెట్ ఆవరణలోనే ఉంటున్న పరిస్థితులు ఉన్నాయి. మూడు పూటలా భోజనానికి రైతులు, వ్యవసాయ కూలీలు, హమాలీ కార్మికులు చాటకూలీలు హోటళ్లను ఆశ్రయిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదు రూపాయల భోజనం అమలు చేస్తే వేలాది రైతులకు, కార్మికులకు హామాలి కార్మికులకు, చాటకూలీలకు, ఆకలి తీరుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ శాఖ అధికారులు, మునిసిపాలిటీ శాఖ అధికారులు సమన్వయంతో ఆలోచించి మార్కెట్ యార్డులో కనీసం మధ్యాహ్నం భోజనం అయిదు రూపాయలకే అమలు చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులలో సద్ది ముట పథకం కింద ఐదు రూపాయలకే భోజనం అందించారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మార్కెట్ యార్డ్‌లో భోజనం కొనసాగిస్తామని ప్రారంభించారు. ఎన్నికల్లో ఓడిపోవడంతో భోజన పథకం నిలిచిపోయింది. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి వారి సహకారంతో ఐదు రూపాయల భోజనం అమలు చేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఐదు రూపాయల భోజనం అమలు చేస్తే బాగుంటుందని రైతులు కార్మికులు కోరుతున్నారు. ప్రస్తుతం రైతులు వేరుశనగ పంటను మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. వచ్చేనెల చివరి వరకు రైతులతో వేరుశనగ పంటలతో రద్దీగా ఉంటుంది. ఇప్పుడు ఐదు రూపాయలు పథకం అమలు చేస్తే వేలాది మంది రైతులకు వ్యవసాయ కూలీలకు ప్రయోజనం కలుగుతుంది.



ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలి..

మార్కెట్ యార్డులో ఐదు రూపాయలకు మధ్యాహ్నం భోజనం అమలు చేయాలి. రైతులకు హమాలీ కార్మికులకు, చాటకూలీలకు, వ్యవసాయ కూలీలకు ప్రయోజనం కలుగుతుంది. గత ఏడాది మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నెల రోజులపాటు అమలు చేశారు. అందరికీ చాలా ఉపయోగపడింది.

-కాత్రావత్ పాండు, హమాలీ మార్కెట్ యార్డ్ అచ్చంపేట

డబల్ ఎంట్రీ ఓటర్లను తొలగించాలి : కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

జిల్లా వ్యాప్తంగా ఓటరు జాబితాలో ఉన్న డబుల్ ఓట్లను తొలగించి, తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను రూపొందించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ధరణి, ఓటర్ల జాబితా, మీసేవ దరఖాస్తులపై తాహసిల్దార్లు ఆర్డీవోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్వోల వద్ద ఉన్న ఓటరు జాబితా లిస్టులు పరిశీలించి, ఫొటో, డబుల్ ఎంట్రీ ఇతర పొరపాట్లు కుండా ఓటర్ జాబితాను సరిచేయాలని సూచించారు. జిల్లాలో 9వేలకు పైగా ఓటర్ జాబితా పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయని వాటి నన్నిటిని నేటి సాయంత్రంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా నమోదు, డిలీషన్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. చనిపోయిన వారి ఇతర ప్రాంతాలకు మార్చుకున్న వారి ఓట్లను ఫామ్-7 ద్వారా తొలగించాలని కలెక్టర్ సూచించారు. ధరణిపై వచ్చిన దరఖాస్తులను తాహసిల్దార్లు తమ పరిధిలోకి వచ్చే అంశాలను ఎప్పటికప్పుడు తాహసిల్దార్లే పరిష్కరించాలన్నారు. తాహసిల్దార్లు పరిష్కరించాల్సిన అంశాల దరఖాస్తుదారులు జిల్లా కార్యాలయానికి పంపకూడదని సూచించారు. మీసేవ ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించి దరఖాస్తుదారులకు అందించాల్సిన ధ్రువపత్రాలను వెంటనే జారీ చేయాలని ఆదేశించారు. ధ్రువపత్రాల జారీలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారికి కావలసిన భూసేకరణను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారుల ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, సి-సెక్షన్ తాహసిల్దార్ జాకీర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్



ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని, సంబంధితమైన శాఖాధికారులు స్వీకరించిన ఫిర్యాదుల పెండింగ్ లేకుండ చూడాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ధరణీకి గాను 9 దరఖాస్తులు, మత్స్యశాఖకు 1 దరఖాస్తు వచ్చింది. అదేవిధంగా ఎస్సీ కార్పోరేషన్‌కు ఒకటి, ఎక్సైజ్ శాఖకు ఒకటి, సర్వే శాఖకు ఒకటి, వ్యవసాయ శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఆయా శాఖాధికారులు వంటనే సమస్యలను విశ్లేషించడానికి కృషి చేయాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచవద్దని, ఇదే విషయాన్ని మండల, గ్రామస్థాయిలో ఉన్న అధికారులకు సైతం తెలియజేసి అక్కడికక్కడే ప్రజల ఫిర్యాదులను పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దీనివల్ల ఫిర్యాదుదారులకు వారి సమస్య తక్షణమే పరిష్కారం కావడం వల్ల మేలు జరుగుతుందన్నారు. ఈ సోమవారం సైతం ఎప్పటిలాగే భూములకు సంబంధించిన సమస్యలు, ఉద్యోగం, పెన్షన్ మంజూరు తదిత అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డీఆర్‌డీఓ నర్సింగ్ రావు, అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

• సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి ఒంగురు రాములు



నవతెలంగాణ-తెలకపల్లి

హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి ఒంగూరు రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా సివిల్ సప్లై అమాలీల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో హమాలీల సంక్షేమం కోసం ఎలాంటి చట్టాలు లేవని పనిలో ప్రమాదం జరిగితే పట్టించుకునే నాథుడే లేడని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని కోరారు. అదేవిధంగా కార్మిక చట్టాలలో మార్పులను వ్యతిరేకిస్తూ బీజేపీ మతోన్మాద పెట్టుబడిదారీ అనుకూల ఆర్థిక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు, సివిల్ సప్లై అమాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలయ్య, జిల్లా నాయకులు జంగయ్య, చంద్రయ్య, శంకరయ్య, యాదయ్య, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.



పోలీసు గ్రీవెన్స్ సెల్‌కి మూడు ఫిర్యాదులు

నవతెలంగాణ-కందనూలు

ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల నుండి జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్ సెల్‌కు మూడు ఫిర్యాదులు రాగా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఫ్యామిలీ తగాద ఫిర్యాదు 1, తగు చర్యల గురించి 2 ఫిర్యాదులు వచ్చాయి.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు







నవతెలంగాణ-కందనూలు

మానవాళి మనుగడకు ఆధారం గా భావించే దేవుడు శ్రీ రాముడు అలాంటి ఆయన విగ్రహం ప్రతిటించడంతో అందరూ ఆనందంగా, గర్వంగా నిర్వహించుకోవడం సంతోషంగా వుందని నాగర్ కర్నూల్‌జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు. సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం బార్ కౌన్సిల్ మెంబర్ కే.హనుమంత రెడ్డి మాట్లాడుతూ నేడు శ్రీరాముని విగ్రహ ప్రతిష్టలు నిర్వహించడం అందరికీ ఆనందంగా ఉందన్నారు. అయోధ్యలో బాల రాముని విగ్రహ, ఆలయ పునఃప్రతిష్ట సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోనీ రాంనగర్ కాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, హౌసింగ్ బోర్డ్‌లోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం, సత్యసాయి బాబా మందిరం, కేసరిసముద్రం పక్కన గల హనుమాన్ దేవాలయం, ఓంనగర్ కాలనీలో సంతోషిమాత దేవాలయంలో సీతారాముల కళ్యాణం, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్, కందాడై శ్రీనివాసచార్యులు, అచ్యుత నారాయణచార్యులు, మాడభూషి అజయ్ కుమార్ చార్యులు, వావిలాల రాజశేఖర్ శర్మ, యలమండల రాజేశ్వర్ శర్మలు పాల్గొన్నారు.

తెలకపల్లి : అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండల కేంద్రంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆలయాలలో ప్రత్యేక పూజలు, ఆలయాల అలంకరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరసేవలో పాల్గొన్న వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, పెద్దలు, మహిళలు, పిల్లలు, యువకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : సోమవారం అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ట ఉత్సవాలను పురస్కరించుకొని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు కమలాకర్ రావుతో కలిసి కొల్లాపూర్ మండల పరిధిలోని చౌటబెట్ల గ్రామంలో శ్రీరాముని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రామ మందిరం పున:నిర్మాణంలో భాగంగా సోమవారం వేన్నచర్ల గ్రామంలోనీ దేవాలయంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు చంద్రకళ్, పెద్దకొత్తపల్లి, మరికల్, సాతాపూర్, పెదకారపాముల, వెన్నచర్ల, దేవుని తిరుమలాపూర్, గంట్రావుపల్లి గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వెన్నచెర్ల సర్పంచ్ రాధ బాలస్వామి, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి, బెట్టరి నాగరాజు, రఘుపతి రెడ్డి, ఇంద్రకంటి శేఖర్, రవి రెడ్డి, అశోక్ రెడ్డి, రాములు, కుమ్మరి నారాయణ, శివ, బారింగారెడ్డి జనంపల్లి సాయి ప్రకాష్, బోయ సాయిలు, మెరుగు రాజు, భీమేష్ రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

తిమ్మాజిపేట : ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి హామీ ఇచ్చారు. శ్రీరాముడి కృప వలన నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు బాగుండాలని ప్రజలందరికీ తన పనులు చేసి పెడతానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాముడు ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శివాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం పూర్తి అయ్యేలా తన వంతు కృషి చేస్తానని పూర్తయ్యాక తాను ప్రారంభోత్సవ కార్యక్రమానికి మీ మధ్యకు వస్తానన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయం పనులను ఆయన పరిశీలించారు. అంతకుముందు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి పూజారి విజయ రాఘవాచారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను యువకులు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మల్లయ్యగౌడ్, ఎంపీటీసీ తిరుపతయ్య, సర్పంచ్ బాలరాజ్, మాసిరెడ్డి, రాజకుమార్, రాఘవేందర్, చిన్న రాములు, గుటా తిరుపతయ్య, లక్ష్మయ్య, కృష్ణయ్య జంగయ్య పాల్గొన్నారు.



నూతన ఆలయాల ప్రారంభం

నతెలంగాణ-తిమ్మాజిపేట

సీతారాముల ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని నాగర్‌కర్నూల్, జడ్చర్ల ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డిలు ఆకాంక్షించారు. మండలంలోని బావాజీపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి, ఆంజనేయ స్వామి, గణపతి, సుబ్రమణ్య స్వామి, నవగ్రహ మూర్తులు, నాగ ప్రతిష్ట దేవాలయ ధ్వజ స్థంభం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.



లెనిన్ వర్ధంతి సభ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లెనిన్ 100వ వర్ధంతి సభను ఎండి.సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బి.శివ వర్మ మాట్లాడుతూ లెనిన్ 22.04.1870 ఉల్యా నోవాస్క్ మాస్కోలో జన్మించారని, 21.01.1924 రష్యాలో చనిపోయారు. కారల్ మార్క్స్ రచించిన పెట్టుబడి గ్రంథమును అన్ని భాషల్లోనూ ప్రింటింగ్ చేయించి ఆ గ్రంథం ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా లెనిన్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. 1917లో రష్యా విప్లవం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించారని, పెట్టుబడిదారుల కుయుక్తులకు అతి తక్కువ కాలంలోనే కమ్యూనిస్టుల రాజ్యాన్ని కూల్చి పెట్టుబడుదారులు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల సాధన కొరకు నిరంతరం పాటుపడ్డరని ఆయన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు లెనిన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, సీపీఐ(ఎం) నాయకులు కార్తీక్, బత్తిని రాజు, భాష, జల్లాపురం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జంతు సంక్షేమ పక్షోత్సవాల ర్యాలీ



నవతెలంగాణ-కందనూలు

ఈ నెల 14 నుండి 31 వరకు నిర్వహించబడుతున్న జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా విద్యార్థులు, ప్రజలు, జంతు ప్రేమికులతో కలిసి ర్యాలీ 23.1.2024 ఉదయం 10గంటలకు నుండి ప్రారంభమవుతుందని జిల్లా పశువైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ జీ.వీ.రమేష్ అన్నారు. ఈ కార్యక్ర మాన్ని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభిస్తారు. పిల్లలకు చిన్నతనం నుండే జంతువులు, పక్షుల యెడల ప్రేమ, కరుణ చూపే విధంగా, జంతు సంక్షేమ చట్టాలపై ప్రజలలో అవగాహన కల్పిం చుట కొరకు ఈ ర్యాలీ నిర్వహించటం జరుగుతుంది. ఈ ర్యాలీ జెడ్పీ హైస్కూల్ నుండి ప్రారంభమయి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వరకు సాగుతుంది.

కోలాట బృందానికి బహుమతులు



నవతెలంగాణ-వంగూరు

సాంప్రదాయబద్ధంగా యువతి మహిళలు కట్టు బొట్టు వేషధారణతో కోలాటాలు వేయటం చాలా సంతోషకరంగా ఉందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. వంగూరు మండలంలోని కోనేట్‌పూర్ గ్రామంలో జడ కొప్పు ముద్దిమామిడి కోలాటాలను తిలకించి మంచిగా వేసిన వారికి బహుమతులు అందజేశారు. మరి యువకులకు క్రికెట్ కిట్టు టీషర్ట్స్ అందజేశారు. అంతకముందు గ్రామంలో పర్యటించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పోషవ్వ గుడిని సందర్శించి పూజలు నిర్వహించారు. వచ్చే నెలలో మహిళలకు రూ.2,500 పడడం ఖాయమని, గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్తు అమలు చేసే ప్రక్రియ జరుగుతుందన్నారు. 10 సంవత్సరాలు ఉన్న బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదని, వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఒకదాని తర్వాత ఒకటి చేసే వరకు కొంత సమయం పట్టవచ్చు కానీ ఇచ్చిన హామీలు మాత్రం నెరవేర్చే తీరుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల కరుణ రంగారావు, ఎమ్మెల్యే కుమారుడు డాక్టర్ చిక్కుడు యశ్వంత్, మండల అధ్యక్షులు పండిత్ రావ్, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, మండల నాయకులు యాదగిరిరావు, జంగయ్య శ్రీను, జగపతిరావు రాజాల్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భ్రమరాంబ ఆలయానికి పూర్వ వైభవం..

• ఆలయంలో అన్నదానం



నవతెలంగాణ-ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ భ్రమరాంబ దేవాలయానికి గ్రామ పెద్దలు, యువకులు, భక్తుల చొరవతో పూర్వ వైభవం నెలకొందని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఊరుకొండ గ్రామ ప్రజలందరూ భ్రమరాంబ, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు, భ్రమరాంబ దేవి అభిషేకం, ఆంజనేయ స్వామి అభిషేకం, హనుమాన్ చాలీసా భజన కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో, నియమనిష్ఠలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన ప్రజలు కుల మత వర్గ బేద తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలు వందల సంఖ్యలో రావడంతో ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమించినందుకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతి నిధిగా నియమించినందుకు ఏఐసీసీ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున కార్గేకి, కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావులకు కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డాక్టర్ మల్లురవి కృషి అభినందనీయం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉంటున్న మల్లు రవి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్‌ను కష్ట కాలంలో ఉన్న సమయంలో పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేసిన డాక్టర్ మల్లురవిని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమించడం పట్ల, కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంగినేని జగదీశ్వరుడు, కొల్లాపూర్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు ఆకునమోని రాము యాదవ్, కొల్లాపూర్ మండల అధ్యక్షులు మీసుగ పరుశరామ్ నాయుడు, కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు కాంతారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
మంగళవారం | జనవరి 23, 2024 | www.navatelangana.com

రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : జనవరి 26 నిర్వహించే రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ప్రజా వాణి సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్పి పరేడ్ గ్రౌండ్లో జాతీయ పతాకవిష్కరణ జరిగే కార్యక్రమానికి ఆర్డీఓ, సీపీఓ, మున్సిపల్, సివిల్ సప్లై, డీఆర్డీఓ, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల ఆధ్వర్యంలో స్టేజి, పార్కింగ్, తాగునీరు, పార్కింగ్, విద్యుత్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, పూలతో అలంకరణ వంటివన్నీ ముందుగానే ఆయా శాఖల అధికారులు తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డీఈవో స్కూల్ పిల్లలను కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగలకు ప్రశంస పత్రాలను ముందుగానే సిబ్బంది పేర్లను పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 2024 జనవరి 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 14 వ తేదీ వరకు ప్రజలకు తెలిసే విధంగా రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహి ంచాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా రవాణా శాఖ డిపార్ట్మెంట్ ద్వారా రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్న వాల్ పోస్టర్ ను, కరపత్రాలను కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా వాణి హాల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రవాణా శాఖ డిపార్ట్మెంట్ ద్వారా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాలు జిల్లాలో ప్రతిచోట ప్రతి ప్రాంతంలో ప్రజలకు పూర్తిస్థాయిలో రోడ్డు ప్రమాదాలు తదితర వాటి వివరాలపై తెలియజేయాలని అన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్‌లపై ఇతర వాటిపై ప్రచారం చేయాలన్నారు. వాల్ పోస్టర్ల ద్వారా కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలని కలెక్టర్ జిల్లా రోడ్ ట్రాన్స్ పోర్ట్ శాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మోటార్ వెహికల్ అధికారి మెగా గాంధీ, వీరస్వామి అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా లో గత కొంత కాలంగా వివిధ శాఖ లలో పెండింగ్ ఉన్న ప్రజా వాణి దరకాస్తులను సత్వరమే పరిష్కరించాలనీ అదనపు రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమ వారం ఐ డీ ఓ సీ సమావేశం హాల్‌లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి ప్రజావాణి దరఖాస్తులు ప్రతి శాఖ లో చాలా వరకు ఆన్లైన్ లో పెండింగ్ ఉన్న వని, వాటి పై ప్రత్యేక దృష్టి పెట్టి సత్వరమే పరిష్కరించాలనీ ఆదేశించారు. జిల్లాలో మొత్తం దరకాస్తులు ప్రతి శాఖ లో చాలా వరకు పెండింగ్ ఉన్నాయని, భూ సమ స్యలు, సర్వే కు సంబంధించి , చాలా దరకాస్తులు ఆన్లైన్ లో ఉన్నాయని, వాటిని ఆన్లైన్ లోనే శాఖ ల వారీగా పూర్తి చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. సమావేశంలో ఆర్ డీ ఓ చంద్ర కళ, జాడ్ పి సి ఇ ఓ కాంతమ్మ, డీఆర్ డీఏ ఉమాదేవి, ఎస్ డీసీ సుబ్రహ్మణ్యాం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ. ఏం. సంతోష్ ఆదేశించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి ప్రజావాణి ద్వారా వచ్చే పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో వివి ధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 28 ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబందించినవి భూ సమస్యలపై12, ఆసరా పింఛన్ల 3, ఇతర సమస్యలకు సంబంధించి 13 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు . నెలలో వచ్చిన దరఖాస్తులను హెచ్ సెక్షన్‌లో రసీదు ఇవ్వా లని పేర్కొన్నారు. కౌంటర్ పెట్టి రిపోర్ట్ తీసుకోవాలన్నారు. దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ 26న జరిగే గణతంత్ర దినోత్సవానికి సంబంధించి సంబందిత అధి కారులు తమ పరిధిలో ఏర్పాట్లను పూర్తి చేయాలనీ, ప్రోటో కాల్, నీరు, స్నాక్స్, ఫ్లవర్ డేకరేషన్ , ఆరోగ్య, ఫైర్ , స్టాల్స్ , ఆయా శాఖల అధికారులు తదితర ఏర్పాట్లు చేయా లనీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఆర్.డీ.ఓ చంద్రకళ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే అన్నీ సమస్యల పరిష్కారం..

ఆడపిల్లలను రక్షించడం, చదివించడంతో అన్నీ సమస్యలను పరిష్కారమవుతాయని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు.సోమవారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో జిల్లా మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమం ఆధ్వ ర్యంలో ఈ నెల 24న జాతీయ బాలికా దినోత్సవ కార్యక్ర మాన్ని పురస్కరించుకొని బాలికల సంరక్షణ కోసం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్య, పోషకా హారం, బాల్య వివాహాలు, చట్టపరమైన హక్కులు , వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం వంటి సమస్యలపై అవగాహన



కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం "ఆడపిల్లలు సమాజానికి మణిహారం ఆడపిల్లలకు రక్షణ కల్పిద్దాం వారి బంగారు భవితకు పునాది వేద్దాం ,స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం అందించి అభివృద్ధికి తోడ్ప డుదాం, ఆడపిల్లలను రక్షిద్దాం - చదివిద్దాం ,18 సంవత్స రాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం "అని కలెక్టర్ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, , జిల్లా సంక్షేమ అధికారి ముషాయిదా బేగం, డీ.ఎం. హెచ్ ఓ శశికళ ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

త్రివిక్రమ్ శ్రీనివాస్ ఓ అజ్ఞాని

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరసింహ



అలంపూర్ : దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా ఉద్యమాలను నడిపిన మార్క్స్, లెనిన్ పేర్లను విలన్ల పాత్రలకు పెట్టి అవమానించిన డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ ఓ అజ్ఞాని అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరసి ంహ విమర్శించారు. సోమవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో త్రివిక్రమ్ శ్రీనివాస్ దిష్టి బొమ్మను అలంపూర్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి నరసింహ మండల కమిటీ సభ్యులు బంగారు రఫీ మాట్లాడుతూ గుంటూరు కారం సినిమాలో ప్రపంచ మేధావులు అయిన మార్క్స్, లెనిన్ పేర్లను విలన్ల పాత్రలకు పెట్టిన డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని విలన్లకు పెట్టిన పేర్లను తక్షణమే సినిమా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా మార్క్స్, లెనిన్ కు కోట్లాది మంది అభిమానుల ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని విమర్శించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మార్క్స్, లెనిన్ నిరంకుశ పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన గొప్ప విప్లవ కారులని, స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడిన మానవతావాదుల కొని యాడారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎవరిని తృప్తి పరచడానికి ఎవరికి మేలు చేయడానికి మార్క్స్ పేర్లను పెట్టి అవమానించారని ప్రశ్నించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ కు మార్కిస్టు మేధావుల గురించి తెలియకపోతే కనీసం సెన్సార్ బోర్డు సభ్యులైన సినిమాకు అనుమతులు ఇవ్వకుండా ఆపాలి కదా అని ప్రశ్నించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేనియెడల ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజు, దేవదాసు, నాయకులు సిద్దయ్య, గంగన్న, అంజి, రాముడు, సాయిబాబా పాల్గొన్నారు.

జీఓ నెం.19ను రద్దు చేయాలి

- జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్

గట్టు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ ఆదేశాల మేరకు ఆ సంఘం నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ 2023 అక్టోబర్ 9 వ తేది నుంచి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే 2023 ,అక్టోబర్ 16 న వచ్చిన జీవో 19 నీ పూర్తిగా రద్దు చేయాలనీ , ఏ చారిత్రక ఆధారాలు లేకుండా గతంలో అంటరానితనాన్ని వివక్షను గుడి ప్రవేశం లేకుండా రెండు గ్లాసుల పద్దతి లాంటి సాంఘికంగా బాధలు అనుభవించిన వారే ఎస్సీ జాబితాలో చేర్చడం జరిగిందనీ , ఇలాంటి బాదలేమి బీసీ కురుబలు అనుభవించ లేదనీ, వీరు ఎస్సీలు కాదనీ ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా ఉన్న బీసీ కురుబలు కేవలం ఎస్సీల ప్రయోనాలు పొందాలనే కొందరు కుట్ర చేస్తున్నారనీ అన్నారు. బీసీలకు , ఎస్సీలకు ఘర్షణ పెడుతున్నారనీ, మాదాసి కురువ మదారి కురువలు ఎవరూ లేరని 2016 వ సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్నగర్ కలెక్టర్ టి , కే శ్రీదేవి



ప్రొసీడింగ్స్ రిలీజ్ చేయడం జరిగిందనీ, ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిన జీఓ 19 నీ వెంటనే రద్దు చేసి, బీసీ, కురుబలు మోసపూరితంగా ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు అడిగినవారిపై చర్యలు తీసుకొని నిజమైన దళితులకు అన్యాయం జరగ కుండా వారి హక్కులను కాపాడలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉప్పల్ హన్మన్న, కార్గిల్, విటల పురం కృష్ణ , మైనర్ బాబు, దేవేంద్ర, పవన్,సంఘాల వెంకటేష్, విరేశ్, ఏసు రాజు, వై, హనుమంత్, స్వామి, జి, నర్సింహులు, తపెట్ల మోర్స్ తిమప్ప, ముచ్చోని పల్లి ప్రసాద్, దులయ్య,నాయకులు ఏసన్న ,ఆనంద్ ,సల్మాన్, ఎస్దేవదాస్, బిదేవదాస్ ,సొరప్ప, పెద్దా బొబ్బి భాస్కర్, ఏసన్న ,ఆశీర్వాదం ,మారెప్ప, ఆదాము ,మనోహర్ సుందర్ రాజ్ ,ఉల్లి సామిల్,, పోతుల రాజు, కషపోగ్గు రవీంద్రబాబు, మంద ప్రసాద్ బాబు, డోల్లే నర్సింహులు, కుచినేర్ల విరేష్, ఉమిత్యాల ప్రదీప్, రాజు, సతీష్, ఆటో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే



ఊట్కూర్ : స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలని మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు మండలంలోని కొత్తపల్లి గ్రామానికి పీఎంఎఫ్ఎంఈలో భాగంగా రొట్టె తయారీ యూనిట్ మంజూరు కాగా వీటికి గాను ధన్వాడలో రొట్టెల తయారీ యూనిట్ ఏర్పాటు చేశారు. మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రొట్టెల తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి , వెలుగు ఏపీఎం నిర్మల , వెలుగు సిబ్బంది వెంకటేష్, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎల్కోటి జనార్దన్ రెడ్డి ఆలిమ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు చట్ట ప్రకారం న్యాయం జరిగేలా సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమ వారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ఏడుగురు బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యా దులను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని, నివేదికను అందజేయాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ తగాదాలకు సంబందించి రెండు, చీటింగ్ కు సంబంధించి ఒకటి, భర్త వేదింపులకు సంబందించి ఒకటి, గొడవలకు సంబందించి ఒకటి, ఇతర వేధింపులకు సంబందించి రెండు దరఖాస్తులు అందాయని తెలిపారు.

విద్యార్థినికి సన్మానం



క్రిష్ణా : మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ పాఠశాల విద్యార్థిని ని మండల ఎంఈఓ వెంకటయ్య సత్కరించారు. సోమవారం కృష్ణ మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలను సందర్శించి, ఇటీవల జరిగిన జిల్లా సైన్స్ మేళలో హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్లాంట్ ఆన్లైన్ ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన శ్రీ జ్ఞాన సంగమ పాఠశాల విద్యార్థిని కుమారి భానుప్రియను మండల ఎంఈఓ వెంకటయ్య, ఎంపీపీ పూర్ణిమ పాటిల్, స్కూల్ కరెస్పాండెంట్ శివరాజ్ పాటిల్ విద్యార్థిని శాలుతో సన్మానించారు. సైన్స్ మేళాలో భరత్ కుమార్, భవానీ ప్రసాద్ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధా మహదేవ్, ఎంపీటీసీ నాగప్ప, అమర్ కుమార్ దీక్షిత్, సురేష్, నాగరాజు గౌడ్, హనుమంతు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానం

ధరూర్ : రామాలయం దేవస్థానంలో సోమావారం అయోధ్యలో జరిగిన శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ముందుగా అభిషేకం, ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తులతో కలిసి అయా ఆయా గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్దలతో భజనలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి ఆశీస్సులను పొందారు. అనంతరం భోజనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోవిందు రెడ్డి, మీర్జాపురం రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా నీలహల్లీ గ్రామ ప్రజలందరికీ అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోయ ఈరన్నహన్మంతు, విజయ్ గౌడ్, సిద్దరమప్ప, ప్రభాకర్ రెడ్డి, గోపాల్, జగన్ గ్రామ క్రీడాకారులు, ఆలయ దేవస్థానం నిర్వాహకులు , భక్తులు, చిన్నారులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని అయోధ్య లోని శ్రీరాముని ప్రతిష్ట సందర్భంగా గ్రామాలలోని దేవాలయాల్లోని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహి ంచారు. గ్రామాల్లో నివాదానాలు చేస్తూ రాముడు, లక్ష్మణ, సీత , ఆంజనేయస్వామి చిత్రపటాలతో భారీగా ర్యాలీ నిర్వహించారు. అలాగే గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో గీతం పాఠశాలలో రాముడు,సీత, లక్ష్మణ్,ఆంజనేయుడు వేషధారణ వేసి గ్రామంలోని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ కరస్పాండెంట్ విక్రముద్దిన్,సెక్రెటరీ వీరన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉండవల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లోని రాములవారి సందడి నెలకొంది. పలు కార్యక్రమాల్లో వేడుకలకు ఎమ్మెల్యే విజయుడు హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల్లో ఆంజనేయస్వామి, శ్రీరాముని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు చేశారు. పుల్లూరు గ్రామం లో చల్ల



గిరిధర్ రెడ్డి రైతు సంఘం ప్రెసిడెంట్. స్థానిక ఎమ్మెల్యే విజయుడు. చెన్నకేశవ స్వామి దేవాలయంకి సీతారాముల విగ్రహాలను తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. తుంగభద్రనదిలో ప్రత్యేక స్థానాలు విగ్రహాలను శుభ్రం చేసి వేడుకలను జయప్రదంగా నిర్వహించారు.

ఊట్కూర్ : అయోధ్య రామలాల విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మక్తల్ పట్టణంలో ని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంగరంగ వైభవంగా రాముని అవతారంలో ఉన్న జనార్ధన స్వామికి అభిషేకం, అష్టోతార శతనామావళి, విష్ణు సహస్రనామాలు, భజన, సంకీర్తనలు, పూజానంతరం మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు చేపట్టారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రంగు రంగుల ముగ్గులతో చిగురం బట్ల భార్గవి, మెడిశెట్టి త్రివేణి, మనసాని ప్రత్యుష, కల్వల ప్రసన్న రాముడు, సీతా చిత్రపటం తో పాటు అయోధ్య రాముడు రామమందిరాన్ని కూడా సర్వాంగ సుందరంగా రంగు, రంగులతో చిత్రీకరించారు. అలాగే ఊట్కూర్ మండలంలోని గ్రామాలలోని మందిరాలలో భక్తులు పూజలు, భజనలు చేశారు . అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు కట్ట సురేష్, మనసాని వెంకటేష్, దొంత ఈశ్వరయ్య, కట్టా శ్రీనివాస్, బాల పుల్లయ్య, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, సుజాత, పల్లవి, రేఖ, ఉషారాణి, శోభ, దేవి,పట్టణ పరిసర గ్రామాల ప్రజలు, ఆర్యవైశ్య సోదర,సోదరీమణులు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో మరికల్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హను మాన్‌వాడ ఆంజనేయ స్వామి, రైచూర్ రోడ్డు పడమటి ఆంజనే యస్వామి, మద్వార్ రోడ్డు వర్కూరు ఆంజనే యస్వామి, దత్త నగర్, పలు దేవాలయాల్లో పండి తులు మంత్ర పూజ అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ట పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు. మండలంలోని అప్పంపల్లి, పల్లె గడ్డ ,మద్వార్, తీలేరు, పెద్ద చింతకుంట, ఇబ్రహీంపట్నం, చిత్తనూర్, పలుగ్రామాలలో అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మరికల్ గ్రామంలో శ్రీరామ విగ్రహమూర్తులను హనుమాన్ వాడ నుంచి తెలంగాణ చౌరస్తా, పలు వీధుల గుండా ఊరేగించారు. స్వామి వారిని పల్లకీని ట్రాక్టర్‌పై ఊరేగించారు. ఈ కార్యక్రమానికి బజరంగ్దళ్ కార్యవర్గ సభ్యులు, యువక మండలి కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, వ్యాపారస్తులు, రైతులు, అఖిలపక్ష నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణా : కృష్ణ మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీరామ జన్మభూమి అయోధ్యలో రామ మందిరం ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కున్సి, అలంపల్లి, గుడెబల్లూర్, తంగడిగి, హిందూపూర్, కృష్ణ గ్రామాల్లో ఉదయం 6 గంటల నుండే గ్రామస్తులు దేవాలయంలో శ్రీరామ నామం జపిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.



భవన నిర్మాణానికి భూమిపూజ



జోగులాంబ గద్వాల : రూ. 23.75 కోట్ల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. గద్వాల జిల్లా కేంద్రం లోని 300 పడకల ఆసుపత్రి సమీపంలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స అందించేందుకు క్రిటికల్ కేర్ బ్లాక్ నేషనల్ నేషన్ లో భాగంగా రూ.23.75 కోట్లతో గద్వాల జిల్లాకు మంజూరైన క్రిటికల్ కేర్ బ్లాక్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి భూమి చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయోధ్య లో శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య రామ దేవాలయం ప్రారంభోత్సవం ప్రజ లందరికీ శు భాకాంక్షలు తెలిపారు. మానవసేవే -మాధవసేవ భాగంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా క్రిటికల్ కేర్ బ్లాక్‌ను గద్వాల జిల్లాకు మంజూరు కావడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయప డటం, పాముకాటు వంటి సంఘటనలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు చికిత్స అందిం చేందుకు క్రిటికల్ కేర్ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలో నిర్మాణం పనులు పూర్తి చేసి అన్ని రకాల సదుపాయాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. అనంతరం నర్సింగ్ కాలేజీ హాస్టల్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, శ్రీను ,నరహరి గౌడు కృష్ణ, మహేష్, గద్వాల టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులు యాదవ్, సుధాకర్, రిజ్వాన్, వీరేష్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో సాంస్కృతిక కార్యక్రమాలు



ఊట్కూర్ : అయోధ్య రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహో త్సవంలో భాగంగా మండలంలోని ఎర్గట్‌పల్లి గ్రామం లోని అంగన్వాడీ సెంటర్‌లో సోమ వారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీచిన్నారులు వేసిన పలు వేషధారణాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, అయాలు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

గట్టు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఓబులేసు ఈ నెల 31వ తేదీన నిర్వహించే నడిగడ్డ టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు కేజీబీవీ స్కూల్స్, గురుకులాలు, ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులు పరీక్షకు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడి గడ్డ తెలంగాణ సోషల్ పురం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్ శివశంకర్, శివప్రసాద్, పరశురాం, రాజు సాగర్, నర్సింలు, నరసింహులు గౌడు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఇద్దరు మహిళలు మృతి

- బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పీ చైర్ పర్సన్



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన కుర్వ భూలక్ష్మి, పాతపాలెం గ్రామానికి చెందిన దౌలత్ బీ లు ఇద్దరు వారి గ్రామాలలో పనిలో నిమగ్నమై ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మృతురాలుల కుటుంబ సభ్యులను పరామర్శించి, చరవాణి ద్వారా విద్యుత్ అధికారులతో మట్లాడి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మహిళలకు ప్రభుత్వం తరపున ప్రమాద బీమా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆమె వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత పాలెం శ్రీనివాస్ గౌడ్,మిల్లు వీరన్న,అల్వాల రాజశేఖరరెడ్డి, మల్లేందొడ్డి మది లేట్టి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, మహదేవ్,గుడ్డెందొడ్డి ఎల్లప్ప ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే గృహ ప్రవేశానికి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ హాజరు

నవతెలంగాణ - మదనాపురం



కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్ర నాథ్ రెడ్డి గృహ ప్రవేశానికి దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నేత కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ సోమవారం నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలో ఏర్పాటు చేసిన హెూమం దగ్గర పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కురుమూర్తి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ రాధాకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

డాక్టర్ మల్లు రవి కి శుభాకాంక్షలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట



రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మల్లు రవికి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానంబాల్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొక్కే అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సహదేవ్ ఉన్నారు.

నిద్ర వ్యవస్థలో 'మార్కెట్ యార్డు'

- అసౌకర్యాల మధ్యన అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డ్.
- పట్టించుకొని అధికారులు.
- తాగునీళ్ళకు నోచుకోని మార్కెట్

నవతెలంగాణ- ఉండవెల్లి.

అలంపూర్ చౌరస్తాలో మార్కెట్ ఉంది. ఇక్కడ పని చేస్తున్న మార్కెట్ యార్డు కార్యదర్శి నిర్లక్ష్యం మూలంగా రెండు నెలల నుంచి మంచినీళ్ల లేక మార్కెట్ యార్డులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటికి కాలకృత్యాలు కూడా నీళ్ల లేకపోవడం వలన సమస్యగా ఏర్పడింది. పలువురు అధికారులు, మార్కెట్ యార్డు కార్యదర్శి దృష్టికి తెచ్చిన పట్టించుకొని పాపాన పోలేదని హమాలీలు తెలిపారు. అదేవిధంగా పరిసరాల అపరిశుభ్రత చెత్త చెదారం తో పాటు గొర్రెలు పశువులు పందులు సంచరిస్తుంటాయన్నారు. మార్కెట్ యార్డు దగ్గర సెక్యూరిటీ భద్రత లేదు. దీంతో ఎవరిపడితే వారు వస్తున్నా రన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్ యార్డ్ లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను రైతులు కోరుతున్నారు.

అధికారులు ఉన్న బాధ్యతలు స్వీకరణలో నిర్లక్ష్యం.

అల్లంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏఎస్ఓ. సూపర్వైజర్. మార్కెట్ యార్డ్ కార్యదర్శి. సెక్యూరిటీ గార్డులు ఆపరేటర్లు సిబ్బంది. ఉన్న పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందనంగా. సమస్యలు పరిష్కారం లభించడం లేదు. మార్కెట్ యార్డ్స్ కార్యదర్శి మార్కెట్ యార్డు ఆదాయం రాబట్టడానికి కొత్తగా బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం పైగా గడిచిన సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆఫీస్ సిబ్బంది కూడా నీటి కొరత వేధిస్తున్నాడంతో. తినడానికి కాలకృత్యాలకు. హమాలీలకు భోజనాలకు. రైతులకు. నీళ్ల దొరకని పరిస్థితి ఏర్పడిం ది. హమాలీలు రైతులు సిబ్బంది రోజు సుమారు 500 దాకా మార్కెట్ యార్డ్ అవసరాల కోసం వస్తుంటారు. భోజనాల సమయంలో నీళ్ల లేక ఇంటి దగ్గర నుంచే బాటిళ్ల ద్వారా తెచ్చుకొని దాహం తీసుకునే దుస్థితి ఏర్పడింది. బోరు మోటర్ కాలిపై రెండు నెలలు గడుస్తున్న మరమతులు చేయించడంలో మార్కెట్ సెక్రటరీ నిర్లక్ష్యంగా ఉన్నాడని హమాలీలు తెలిపారు.



కందులు కొనుగోలు ప్రారంభం.

అల్లంపూర్ చౌరస్తాలోనీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎమ్మెల్యే విజేయుడు చేతుల మీదుగా కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా స్థాయి అధికారులు స్థానిక ఎమ్మెల్యే విజయుడు కలుగొట్ల వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ గజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. రైతులకు కొనుగోలు కేంద్రం ద్వారా న్యాయం జరుగుతుందని అధికారులు ఆశించారు.

నిబంధనలు తొలగించి నేరుగా కొనుగోలు చేయండి.

ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దిగుబడులు తగ్గి రైతులు పూర్తిగా నష్టపోయారని ప్రభుత్వం స్పందించి నేరుగా ఎటువంటి నిబంధనలు లేకుండా కందులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 12 శాతం తేమ నాపలు పుల్లలు వంటివి తీసివేసి నాణ్యత ప్రమాణాలతో తీసుకురావాలని అధికారులు చెప్పడం వలన రైతులు ప్రభుత్వం శ్రీకారం పద్ధతిలో కొనుగోలు చేయడం వలన రైతు నష్టపోకుండా చూడాలని రైతులు కొడు తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి కందను కొనుగోలు ఎటువంటి నిబంధన లేకుండా కొనుగోలు చేయాలని రైతుల ఇబ్బందు లేకుండా తెచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని వారి డిమాండ్ చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమం లో మార్క్ ఫైట్ డీఎం భాస్కర్ రెడ్డి. మార్కెట్ యార్డ్ డీఎం పుష్పలత వ్యవసాయ అధికారి ఏడీ సక్రి నాయక్ మండల స్థాయి అధికారులు చైర్మన్ గజేంద్ర రెడ్డి సీఈఓ భరత్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఆ సౌకర్యాల మధ్యన అలంపూర్ చౌరస్తా మార్కెట్ యార్డ్ కొట్టుమిట్టుతుంది. ఇక్కడ పని చేసే అధికారులు నిద్ర మత్తులో ఉండడం వల్లనే ఎక్కడ సమస్యలు ఆ క్కడో మూలుగుతున్నాయి. అలంపూర్ నియోజకవర్గం లోని అలంపూర్ చౌరస్తాలో వ్యవసాయ మార్కెట్ యార్డు సుమారు 22 ఎకరాలు ఉన్నట్లు అధికారుల ద్వారా వెళ్ళింది. మార్కెట్లను అభివృద్ధి చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్యలతో రైతులు అధికారులు హమాలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



విద్యా సమస్యలపై స్పందించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్
- రెండో రోజు కొనసాగిన విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు

నవతెలంగాణ- వనపర్తి

విద్యారంగంలో తలెత్తుతున్న సమస్యలపై విద్యార్థిలోకం ఎప్పటికప్పుడు స్పందించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని డిఎన్ఆర్ వోకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా సోమవారం రెండవ రోజు కొనసాగాయి. ఈ సదస్సులకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ "విద్యార్థి ఉద్యమ చరిత్ర క్లాస్" ను బోధించారు. అనంతరం శిక్షణ తరగతులను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆది, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, నాయకులు మల్లేష్, వీర,ప్రసాద్, నందు, మహేష్, అవినాష్,శివ,,స్వప్న విద్యార్థి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధికి అభినందనలు

నవతెలంగాణ - ఊరుకొండ

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఢిల్లీ ప్రత్యేక ప్రభుత్వ ప్రతినిధిగా మాజీ ఎంపీ, పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవిని నియ మించిన పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం డాక్టర్ మల్లు రవి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్య దర్శి అబ్దుల్ సమీ, ఊరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్య క్షులు గోపి నాయక్, కాంగ్రెస్ నాయకులు వినోద్ నాయక్, తిరుపతి నాయక్, లక్ష్మణ్ నాయక్ లు డాక్టర్ మల్లు రావుని కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మనస్థాపనతో వ్యక్తి మృతి కేసు నమోదు

- హెడ్ కానిస్టేబుల్ జి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- తెలకపల్లి



మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక హెడ్ కానిస్టేబుల్ జి వెంకటేశ్వర్లు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామానికి చెందిన కస్పా శంకర్(28)కి 2019 సంవత్సరంలో వట్టిపల్లి గ్రామస్తురాలు అయిన శిరీషతో ప్రేమ వివాహం అయింది వీరికి ఇద్దరు మగ పిల్లలు సంతానం గత సంవత్సరం నుండి వారి ఇద్దరి మధ్య కుటుంబ కలహాలు ఉన్నాయి ఇట్టి విషయంలో పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టిన వారిలో మార్పు రాలేదు. తేదీ 20 జనవరి 2024 రోజు మళ్లీ పంచాయతీ పెట్టగా పంచాయతీలో భార్య శిరీష, అత్త రాములమ్మ లు ఇద్దరు కలిసి శంకర్ ని అవమానకర బూతు మాటలు తిట్టి ముఖంపై ఉమ్మి వేసి అవమానించగా దాంతో అతడు మనస్థాపానికి గురై తన ఇంట్లో ఆదివారం రాత్రి సమయంలో చీరతో సీలింగ్ కు ఉరివేసుకొని మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ జి వెంకటేశ్వర్లు తెలిపారు మృతుని అన్న పర్వతాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జి వెంకటేశ్వర్లు తెలిపారు.

నిరుద్యోగులకు అండగా ఉండాలి : బర్రెలక్క



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ సమస్య పైన ప్రొఫెసర్ కోదండరాంను సోమవారం బర్రెలక్క అలియాస్ శిరీష వినతి పత్రాన్ని చేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాలు లేక యువత నిరుద్యోగుల మారుతున్నారని ఉద్యోగ కల్పన చేసి నిరుద్యోగులకు అండగా ఉండాలని ఆమె ప్రొఫెసర్ కోదండరామును కోరినట్లు ఆమె తెలిపారు . అంతే కాక టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ వేసి ఎగ్జామ్స్ ఎలాంటి స్కాములు లేకుండా నడపాలని , ప్రతి నియోజకవర్గానికి ఒక కోచింగ్ సెంటర్ ఫ్రీగా పెట్టాలని కోరడం జరిగింది ఆమె తెలిపారు. దీనిపైన ప్రొఫెసర్ కోదండరాం సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆమె తెలిపారు. ఆమె వెంబడి తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరి రమేష్ ,తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు నాగయ్య ,తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దార సత్యం ,హైకోర్టు అడ్వకేట రామేశ్వరరావులు ఉన్నారు.

భవిష్యత్‌పై విద్యార్థులకు లక్ష్యం ఉండాలి

- ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు

నవతెలంగాణ- తెలకపల్లి

భవిష్యత్తుపై విద్యార్థులకు లక్ష్యం ఉండాలని ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు అన్నారు మండలం పరిధిలోని లక్నారం గ్రామంలో" ద మిషన్ స్టూడెంట్స్ "ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం గ్రామంలోని విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం దిశగా కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు వారు ఏ రంగంలోకి వెళ్లాలన్న స్పష్టత ఉండాలని ఏ కోర్సు చదవాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో మిషన్ నిర్వాహకులు నాగరాజ్ కలెక్టర్ గన్మెన్ ప్రభాకర్, గ్రామ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.



రాజకీయాలకు వన్నె తెచ్చిన నేత మల్లు రవి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య
- మల్లు రవిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ఆమనగల్

రాజకీయాలకు వన్నె తెచ్చిన నేత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ మల్లు రవి అని ఆమనగల్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య అన్నారు. మల్లు రవిని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమించిన సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మాజీ పార్లమెంటు సభ్యులు, పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవిని గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా ముద్దు బిడ్డ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లు రవికి ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవి లభించడం హర్షనీయం అని వారు పేర్కొన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి పెద్దపీట

- కొత్తూరులో జేఈహెచ్ విమాన విడిభాగాల పరిశ్రమ ప్రారంభం
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-కొత్తూరు

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమ రంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కొత్తూరు పారిశ్రామికవాడలో సోమవారం ఆయన జేఈహెచ్ విమాన విడిభాగాల పరిశ్రమను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొని భారీ పెట్టుబడులు తీసుకువచ్చారని అన్నారు. ఐటీ, ఏరో స్పేస్, రక్షణ రంగాలలో 40 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదిరిందని తెలిపారు. త్వరలో పరిశ్రమ యజమానులతో సమావేశమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. వృత్తి నైపుణ్య విభాగాలలో శిక్షణ నిచ్చి ఆయా రంగాలలో వారికి ఉద్యోగాలు వచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యేతో కలిసి తగిన ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జేఈహెచ్ పరిశ్రమ యజమానులు విశాల్ సంఘ్వి, వెంకట్ ముద్ర గళ్ళ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జె ఎస్ రంజన్, స్థానిక నాయకులు గొంగల్లా హరినాథ్ రెడ్డి, జండాగూడెం సుదర్శన్ గౌడ్, మంచన్ పల్లి శివ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు కుట్ర రాజకీయాలు

- ఎమ్మెల్యే లేకుండా ఎంపీ ఎలా ప్రారంభిస్తారు
- మీడియా సమావేశంలో మాట్లాడిన కాంగ్రెస్ నేతలు జగదీశ్వర్, వీరేశం, శ్రీధర్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ కేశంపేట

కేశంపేట మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ తుంగలో తొక్కుతూ ఇంకెన్నాళ్లు ఈ కుట్ర రాజకీయాలు చేస్తారని కేశంపేట మండల కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. సోమవారం కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో మండల అధ్యక్షులు గూడ వీరేశం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు పట్లూరి జగదీశ్వర్, తాండ్ర శ్రావణ్ కుమార్‌రెడ్డి, ఎన్నం శ్రీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించుకోవడానికి ఈ నెల 26వ తేదీన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమయం ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్ నేతలు ప్రోటోకాల్‌ను పాటించకుండా ప్రారంభోత్సవం ఎలా చేస్తారని ప్రశ్నించారు. శాంతియుతంగా ఉంటున్న గ్రామాల్లో కొందరు బీఆర్ఎస్ నేతల స్వార్థ రాజకీయాల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీచ రాజకీయాలకు పాల్పడిన నాయకులను ఇంటికి పంపిన బుద్ధి మారలేదని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గత ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు గౌరవం ఇచ్చి ప్రోటోకాల్ పాటిస్తూ ప్రారంభోత్సవాలు చేసుకున్నామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే లేకుండా ఎంపీ ఎలా గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారని ప్రశ్నించారు. అట్టడుగు వర్గం నుంచి వచ్చిన ఎమ్మెల్యేను అవమాన పరిచేందుకే హడావుడి ప్రారంభోత్సవాలు చేపట్టారని మండిపడ్డారు. ఇకనైనా కుట్ర రాజకీయాలు మానుకోకపోతే రాబోవు రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్, సురేష్ రెడ్డి, ఇబ్రహీం, రావుల పెంటయ్య ముదిరాజ్, రంగు శంకర్, సాయిలు, ఉస్మాన్, శివయ్య, రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన కనకల చంద్రయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఎంపీటీసీల సంఘం కార్యదర్శి, రావిచేడ్ ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్ చంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి తనవంతు తక్షణ సహాయంగా వారికి రూ.3 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు మల్లేష్ యాదవ్, బీరప్ప, బిక్షపతి, శ్రీశైలం, సాయికుమార్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయానికి శంకుస్థాపన

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గడ్డమీద తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్ల కుంట తండాలో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణ పనులకు సర్పంచ్ నినావత్ ఈశ్వర్ నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల మాజీ రైతు కమిటీ అధ్యక్షులు నేనావత్ దశరథ్ నాయక్, డాక్టర్లు బిఎం లాల్, జంప్ల, గ్రామస్తులు స్థల దాతలు నేనావత్ కృష్ణ నాయక్, కోటి నాయక్, రాములు నాయక్, మాజీ సింగల్ విండ డైరెక్టర్, బిమ్లాల్ నాయక్, చక్రి, శ్రీరామ్, జాంప్ల, కిషన్, దశరథ్, ఎన్ హేమ్లాల్, చిన్న నాయక్, రవీందర్, గోపాల్, హనుమంతు, గంగ్య, బి హనుమతో పాటు యువకులు, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్

రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో జీఎల్ఎన్ రెడ్డి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో నాయకులు, పుర ప్రముఖులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు



పెబ్బేరులో..

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని కర్వెన గ్రామంలో సోమవారం ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆ గ్రామ నాయకులు,ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేపట్టారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనితరామచంద్రి నాయక్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివ రాములు, పార్టీల నాయకులు గ్రామస్తులకు గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట :అయోధ్య వెళ్లి వచ్చిన కర సేవకుడికి పోతిరెడ్డిపల్లి చెందిన భక్తులు ఘన సన్మానం చేశారు. 1992లో దాదాపు 31 ఏళ్ల క్రితం అయోధ్య ఆలయ నిర్మాణం కోసం తరలి నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కరకాల జగన్ పాల్ రెడ్డి కొమ్ము మన్యం ఇద్దరు వెళ్లారు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న కొమ్ము మన్యం అయోధ్యలో కర సేవకు వెళ్లిన విషయం గుర్తించి గ్రామస్తులు శాలువలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సర్పంచ్ బాలరాజ్ ఎంపీటీసీ తిరుపతయ్య, రాజ్ కుమార్ ,రాఘవేందర్,మాసిరెడ్డి,ఎ లక్ష్మణ్ గౌడ్, జగ్జీవన్ రమేష్,

మదనాపురం: మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో సోమవారం ఆ గ్రామ దేవాలయాల్లో నాయకులు పూజలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం, ఎంపీటీసీ కావలి రాములు,బీఆర్ఎస్,పార్టీల నాయకులు యువకులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు పట్టణం, మండలంలోని గ్రామాలు మారుమోగాయి. అయోధ్యలో బలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పెబ్బేరు పురపాలక కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ఆలయాల వద్ద ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలను భక్తులు చేపట్టారు. ఉదయం నుండే పట్టణంలో మోటార్ సైకిల్ బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీరామ జన్మభూమి చైత్ర తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని హైస్కూల్ నుండి పురవీధుల్లో వేలాదిమంది భక్తులు శోభాయాత్ర నిర్వహించారు.

తిమ్మాజీపేటలో..

